నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 30 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 30, 2023 | SANGAREDDY | పేజీలు : 12 PAGES



# బీఆర్‌ఎస్‌దే.. విజయ దుందుభి

**ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తాం**

**హుస్నాబాద్, జనగామ, మానకొండూరులోనూ బీఆర్‌ఎస్‌దే గెలుపు**

**సంక్షేమం, అభివృద్ధే మా విజయానికి సోపానాలు**

- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ 50ఏండ్లు వెనక్కి
- రాత్రిపూట కరెంట్, పాముకాటు, కరెంట్ షాక్‌లే..
- 3 గంటల కాంగ్రెస్ కావాలా..? 24గంటల బీఆర్‌ఎస్ కావాలా..?
- నాణ్యమైన 24గంటల కరెంట్ కావాలంటే కారుకు ఓటు వేయాలి
- కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే పత్తాలేని ఐదు గ్యారంటీలు
- కాంగ్రెస్, బీజేపీ వాళ్లు మోటర్లకు మీటర్లు పెడతామంటున్నారు
- గొంతులో ప్రాణం ఉండగా మోటర్లకు మీటర్లు పెట్టమంటున్న సీఎం కేసీఆర్
- 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'తో మంత్రి తన్నీరు హరీశ్‌రావు

8

ఇంటర్వ్యూ

**'అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయ దుందుభి ఖాయం.** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ పార్టీ విజయం సాధిస్తుంది. హుస్నాబాద్, జనగామ, మానకొండూరు నియోజకవర్గాల్లోనూ బీఆర్‌ఎస్ విజయం పక్కా. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్నాయి. నాడు తాగు నీటి కష్టాలు ఉండే.. ఇవాళ ఆ బాధలు తీర్చుకున్నాం. సాగునీటి కష్టాలు తీరాయి..రైతులు సంబురంగా రెండు పంటలు పండించుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లకు ఉపాధి కల్పించే విధంగా ప్రగతి సాధించాం. కాంగ్రెస్ అంటే మోసం, నమ్మక ద్రోహం...సీఎం కేసీఆర్ అంటే నమ్మకం' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ 50 ఏండ్లు వెనక్కి వెళ్లడం ఖాయమన్నారు. మూడు గంటల కాంగ్రెస్ కావాలా.? 24 గంటలు సరఫరా చేసే బీఆర్‌ఎస్ కావాలా ప్రజలు ఆలోచన చేయాలన్నారు. సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా కరువు కాటకాలు, వలసలకు నిలయంగా ఉండేదని, నేడు సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నంతో సాగునీరు పుష్కలంగా లభిస్తున్నదన్నారు. రైతులు సంబురంగా రెండు పంటలు పండించుకుంటున్నారని చెప్పారు. 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి.

- సిద్దిపేట, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి శరత్

# నిరంతర పర్యవేక్షణ

**సంగారెడ్డి ఎన్నికల అధికారి కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

- పోలింగ్ సిబ్బందికి సామగ్రిని పూర్తిస్థాయిలో అందించాలి
- జిల్లాలో సీజ్ చేసిన రూ.3 కోట్ల 43 లక్షల నగదు విడుదల
- గ్రీవెన్స్ కమిటీలో ఆధారాలు సమర్పించి నగదు పొందాలి
- జిల్లా ఎన్నికల అధికారి శరత్
- ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

3

# పోలింగ్‌కు వేళాయె..





సంగారెడ్డి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి శరత్

- సంగారెడ్డి జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాలకు పోలింగ్
- అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 102 మంది అభ్యర్థులు
- ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5వరకు పోలింగ్
- ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఈవీఎంలు, సిబ్బంది
- 1,609 పోలింగ్ కేంద్రాలు, 7,068 ఎన్నికల సిబ్బంది
- జిల్లాలో 35 మోడల్ పోలింగ్ కేంద్రాలు
- 25 మహిళా, ఐదు యువత, ఐదు దివ్యాంగుల ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు
- ఐదు నియోజకవర్గాల్లో 4,500 మందితో భారీ బందోబస్తు
- 144 సెక్షన్ అమలు, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు

-లోపలి పేజీల్లో..

**జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు** గురువారం పోలింగ్ జరుగనున్నది. సంగారెడ్డి, పటాన్‌చెరు, అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో 102 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 27 మంది, జహీరాబాద్ నియోజకవర్గంలో 21 మంది, నారాయణఖేడ్ నియోజకవర్గంలో 17 మంది, అందోలులో 17మంది, పటాన్‌చెరులో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జిల్లాలో 13,93,711 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. 1609 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5వరకు పోలింగ్ జరుగనున్నది. బుధవారం రాత్రి గ్రామాలు, పట్టణాల్లోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలతో 7,068 ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. 4500 మంది కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు ఎన్నికల బందోబస్తులో పాల్గొంటున్నాయి. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3న జరుగుతుంది.

- సంగారెడ్డి(నమస్తే తెలంగాణ), నవంబర్ 29



సంగారెడ్డి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామగ్రిని తీసుకుంటున్న సిబ్బంది